

# ఆశాప్రాణం

## బుధవారం: 8, జూలై 1987: రాత్రి 23గం.ల 32ని.లు.

చిమ్మ చీకటి!


చీకట్లో, గాలిని చీల్చుకుంటూ 21 అప్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ రైలు ముందుకు దూసుకు పరుగెత్తుతున్నది. శివుని ఢమరుకం మ్రోగుతున్నదేమో అనిపిస్తున్నది!!

ప్రకృతికాంత వింత సంగీత ధ్వనుల మధ్య జుత్తు విరబోసుకుని నర్తిస్తున్న నర్తకిలా వుంది!

ఆ నల్లని కేశ సంపదలో లోకం ఒదిగి దాగుందేమో మరి మానవుడి కంటికి ఏమీ కనపడటంలేదు.

రెండవ బోగీలో కిటికీకి దగ్గరగా కూర్చున్న వేణుగోపాల్ సిగరెట్టు వెలిగించుకుని ఒకదమ్ము గట్టిగా పీల్చాడు!

**పైడిముక్కల ఆనంద్ కుమార్**







ఎదురుగా కూర్చున్న సత్యనారాయణమూర్తి ఇబ్బందిగా కదిలాడు. అతడికి సిగరెట్టు పొగపడదు. కాని మొహ మాటం వల్ల ఆ మాట పైకి అనలేకపోయాడు.

'మనం ఈ రోజు ఇలా కలుసుకుంటామని అనుకోలేదు' అన్నాడు వేణుగోపాల్.

'ఎన్నాళ్ళయింది మనం కలిసి! చిలకలూరిపేట లోనా? అమలాపురం లోనా? ఒక నాటికల పోటీల సందర్భంగానేగా కలిశాం? మళ్ళీ యిప్పుడు! కాని మీలో చాలా మార్పు వచ్చింది సుమా! రెండు సంవత్సరాలు కాలగమనంలో పెద్ద అంతరం ఏమీకాదుగానీ- మిమ్మల్ని చూసి వెంటనే గుర్తుపట్టలేక పోయాను. చాలా సేపట్నుండీ మీరో కాదోనని అనుమానిస్తూనే చివరకు పలుకరించాను' అన్నాడు సత్యనారాయణమూర్తి - అలసి పోయినట్లు ఆగిపోయాడు.

చిన్నగా నవ్వాడు వేణుగోపాల్ యిన్ని మాటలకి జవాబుగా అన్నట్లు!

'ఇంకా నాటకాలు వేస్తున్నారా?' అని అడిగాడు సత్యనారాయణమూర్తి.

"వేస్తూనే ఉన్నాను మీరూ వేస్తున్నా రనుకుంటాను." ఆరాతీశాడు వేణుగోపాల్.

తలపంకించాడు సత్యనారాయణమూర్తి.

'నాటకం నా ఆరో ప్రాణం. నాటకం వేయకుండా వుంటే ఆ "పీరియడం"తా నాకు ఏదో వెలితిగా వుంటుంది.' అన్నాడు వేణుగోపాల్.

'కొత్తగా ఏదేనా నాటకం తీసుకున్నారా?'

"పాత నాటకమే! "కీర్తిశేషులు". ఈ పదో తారీఖు అంటే ఎల్లుండి వరంగల్లో నాటకం వుంది".

"కీర్తిశేషులా? మంచిది? ఇప్పుడొస్తున్న

దయ్యాల కథల పోటీలో రు. 1000 ద్వితీయ బహుమతి పొందిన కథ

# రష్యాలో చిలిపి దెయ్యాలు

బహుముఖ రంగాలలో అభివృద్ధి చెందిన సోవియట్ రష్యాలో దెయ్యాలున్నాయని నమ్మి, దెయ్యాలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగిస్తున్నారంటే ఇక మనలాంటి కర్మభూమి అయిన భారతదేశంలోగల మూఢ నమ్మకాలను గురించి విద్మూరపడాల్సిన అవసరమేముంది?

సోవియట్‌లో అక్కడక్కడా ఒక ఇంట్లో అలమర తలుపు ఇటూ, అటూ వూగిందని, వేరొక ఇంట్లో పళ్లాలు, కప్పులు గాలిలో నాట్యం చేశాయని, ఎక్కణ్ణించో విచిత్రమైన శబ్దాలు వచ్చాయనే వార్తలు సోవియట్ పత్రికళలో విరివిగా వచ్చాయి.

రష్యాలోని ఒక విద్యార్థుల హాస్టలులో జరిగిన ఇలాంటి విచిత్ర సంఘటనలను ఆధారం చేసికొని "నమ్మినా నమ్మకపోయినా" అనే పేర ఇటీవల టి. వి. కార్యక్రమం ఒకటి ఒక గంటసేపు అక్కడ ప్రసారం అయింది.

యిలాంటి ఘటనలపై పరిశోధనచేసే పండితులు, శాస్త్రజ్ఞులు ఇవి అల్లరి దెయ్యాలు చేసే చిలిపి పనులని అంటున్నారు.

## చిలిపి పనుల పెరుగుదల

అల్లరి భూతాలను గురించి బహుళ ప్రసార సాధనాలు అంతకంతటా యెక్కువగా ప్రచారం చేస్తున్న సమయంలో అల్లరి భూతాల చేష్టలు తీవ్రతరమయిన సూచనలు కనిపిస్తున్నట్లు నిపుణులు గమనించారు.

ఈ సందర్భంగా సైకియాట్రిస్టు, హిప్నాటిస్టు అయిన వి. రైకోవ్ "అల్లరి భూతాలనేవి భ్రాంతి పూర్వకమైనవి. వీటిని గురించిన విశేషాలు వివిధ దేశాల్లో ప్రఖ్యాత పండితులు యీ శతాబ్దారంభం నుంచి నమోదు చేస్తుండగా వాటి గురించి వార్తా పత్రికలు ఇంతవరకూ చర్చించకుండా వూరుకోవడం వలన కలిగిన ఫలితమే ఈ విచిత్రమైన సంఘటనలు. అంతేగాక సరైన రీతిలో శాస్త్రీయ పరిశోధన జరపడానికి మనకు అవకాశం లభించలేదు. యిలాంటి పరిశోధనకు పూనుకున్న వారికి అనేక యిబ్బందులు యెదురయ్యాయి. యిప్పుడు మనకు గ్లాస్‌నోస్ట్ వుంది కాబట్టి అది భౌతిక విషయాలను గురించి రాయొచ్చు, రాయాలికూడా" అన్నారు.

## సంఘటనలపై కొన్ని పరిశీలనలు:

అల్లరి భూతాలు యెప్పుడూ వూహించని రీతిలో వ్యక్తమౌతూంటాయని ప్రత్యక్ష సాక్షుల కథనం. వస్తువులు వున్నట్టుండి

## ఆరో ప్రాణం

నాటకాల్లో ఆ గొప్పదనం ఎక్కడ వుందిలెండి మాస్టర్ పీస్ గదండీ ఆ నాటకం 'మీరు ఏ పాత్ర ధరిస్తున్నారు?' అని అడిగాడు సత్యనారాయణ మూర్తి కుతూహలం ఉట్టిపడగా

మురారి! – క్లుప్తంగా అన్నాడు వేణుగోపాల్

రావుగోపాలరావుని నిలబెట్టిన పాత్ర అదేనండీ! నేనూ వేశాను దాదాపు ఇరవై ప్రదర్శనలు యిచ్చివుంటాను ఇప్పటికీ అన్ని డైలాగులూ గుర్తు వున్నాయి ఉత్సాహంగా అన్నాడు సత్యనారాయణ మూర్తి

'నేను ఓ రెండు మూడు సార్లు ఆ పాత్ర దరించాననుకోండి కాని మీలా ఇరవై సార్లు వేసే అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను' అన్నాడు వేణుగోపాల్

'మరి ఎల్లుండి నాటకం పెట్టుకుని ఎక్కడికి బయలు దేరారు?' అని అడిగాడు సత్యనారాయణ మూర్తి

'ఏం, అలా అడిగారు?' అన్నాడు వేణుగోపాల్

'రిహార్సల్సూ – అవీ – వుండాలి కదా'

'ఏకంగా పదో తారీఖు నాడు నాటకం వేసెయ్యడమే లెండి నిన్న గాక మొన్ననే ఓ ప్రదర్శన యిచ్చాం, అందుకని పెద్దగా రిహార్సల్సేమీ అవసరం లేదు పైగా నాటకాల పోటీలకు కాదుగా ఏదో చారిటీ షో – అయినా బాగానే వెయ్యాలి అనుకోండి

'అలా అన్నారు బాగుంది కాని నాటకం ఎన్ని సార్లు వేసినా ప్రతి ప్రదర్శనకీ రిహార్సల్సు వేయాలండీ ఎన్ని రిహార్సల్సు పడితేనాటకంఅంతగా పెరుగుతుందండీ' అన్నాడు సత్యనారాయణ మూర్తి

ఇబ్బందిగా కదిలాడు వేణుగోపాల్!

'నిజమే అనుకోండి –' సిగరెట్టు దమ్ము గట్టిగా పీల్చి కిటికీలో నుండి అవతలకు గిరాటేశాడు 'కాని మా చెల్లిగారి యింట్లో రేపు బాలసారె దానికి వెళ్ళకపోతే కుదరదు అసలు మా దర్శకుడు సి వి ఎల్ శర్మ అనీ మహానిక్కచ్చి మనిషి కాని సంగతి సందర్భం గమనించి పోతాడు అందుకే అనుమతించాను ఎల్లుండి ఏకంగా ఆడిటోరియం దగ్గర కలవడమే మరో మార్గం లేదు' అని చెప్పాడు వేణుగోపాల్

'సి వి ఎల్ శర్మగారా?'

'అవునండీ! మా సమాజానికి ఆయనే దర్శకుడు అమలాపురంలో నాటికల పోటీల్లో మనం కలుసుకున్నప్పుడు ఆయన మా సమాజంలో లేడు కాజీపేటలోని డీజల్ రైల్వే కాలనీలో వుంటాడు కదిలిస్తే చాలు – నాటకాలు తప్ప మరొక విషయం మాట్లాడడు'

'మీ అడ్రసు ఇవ్వండి ఈ మధ్య మేము మా సమాజం తరఫున నాటకాల పోటీలునిర్వహించాలని అనుకొంటున్నాము మీ సమాజానికి కూడా వివరాలు పంపుతాను' అన్నాడు సత్యనారాయణ మూర్తి ఆత్మీయంగా


జేబులో నుండి సిగరెట్టు పెట్టె తీశాడు వేణుగోపాల్ అందులో వున్న చివరి సిగరెట్టు వెలిగించి పెట్టెను చించాడు దాని వెనుక తన చిరునామా వ్రాసి యిచ్చాడు అదే అతని విజిటింగ్ కార్డు అన్నమాట

రైలు వేగం పెరిగింది! తరుము తున్నట్టు పరిగెడుతోంది

### గురువారం, 9 జూలై 1987:

## కృతజ్ఞతలు

రచయితలు, పాఠకులు, ఏజెంట్‌లు యెందరో ఆంధ్రసచిత్ర వారపత్రికకి కలువబాలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు కుప్పతెప్పలుగా పంపించి, తమ ఆదరణను మన్ననను తెలియజేశారు ఈ ఆత్మీయతయే ఆం.స వా.ప.కి, క.బా కి శ్రీరామరక్ష! సంపాదకశాఖ తరపున తన తరపున అందరికి నూతన జయప్రదమైన కొత్త దశకాన్ని ఆకాంక్షిస్తూ కృతజ్ఞతాంజలి ఘటిస్తున్న మీ– ఎడిటర్



వాతంటవే కదలడం, ఒక్కొక్కప్పుడు భగ్గున మండటం, నీళ్లు వున్నట్లుండి ఎక్కడినుంచో చిమ్మడం జరుగుతుంది. యిదంతా సమీపంలోని యేవైనా వస్తువుల మీదనుంచి దృష్టి పక్కకి మళ్లినప్పుడే జరుగుతుందట. దెయ్యం కళ్లెదుట ప్రత్యక్షమవడం ఎవరూ చూడలేదు. అంతేగాక అల్లరి భూతాలు యిప్పటి వరకూ గృహవాతావరణంలో, యిళ్లలో మాత్రమే కనిపించాయట. యిలాంటి ఘటన ఒక కార్యాలయంలో లేదా ఒక ఫ్యాక్టరీలో లేదా అలాంటి భవనంలో జరిగినట్లు దాఖలా ఒక్కటీ లేదు భూతానికి ఒక నిర్దిష్ట వ్యక్తితో ప్రత్యక్ష సంబంధంగల సందర్భాలుకూడా వున్నాయి. తన "యజమాని" కాపురముండే స్థలం మారినప్పుడు, కొత్త స్థలంలోకూడా ప్రత్యక్ష మౌతుందని పరిశీలనలో స్పష్టమైందటకూడా.

ఈ విషయంలో నిపుణులకు భిన్నాభిప్రాయాలు వున్నాయి యిలాంటి వారిలో ఒకరితో మాట్లాడగా ప్రస్తుతం అల్లరి భూతాలకు సంబంధించిన వివిధ వివరణలు దాదాపు 20 వున్నట్లు ఆ వ్యక్తి చెప్పారు. అంటే, యిలాంటి ఘటనలకు కారణం కనుక్కోవడానికి విజ్ఞాన శాస్త్రం యింకా చాలా కృషి చేయాల్సివుందని తెలుస్తోంది.

అల్లరి భూతాలు యింకా సంచరిస్తూనే వున్నాయి. వాస్తవానికి యిలాంటి భూత మొకటి మాస్కోలోని ఒక యింట్లో సంచరించినట్లు వివరాలు నమోదయ్యాయి. గోడ గడియారం ముళ్లు తమ ఇష్టప్రకారం తిరగటం, నేలమీద నీళ్ల మడుగు కట్టడం, వస్తువులు విచిత్రంగ స్థలాలు మారటం జరుగుతోందట. వీటన్నిటిని కూడా నిపుణులు రకరకాల యంత్ర సామగ్రితో పరిశీలిస్తున్నారు.

ఒక ఇంటి స్నానాల గదిలో వుండాల్సిన సోపు, టూత్‌పేస్టు వేరెక్కడో దాక్కుంటే ఆ ఇంటి యజమాని అవస్థ ఏమని వర్ణించాలి. అలాగే చూస్తుండగానే కిటికీ కర్టన్లు, యెలక్ట్రిక్ వైర్లు, దుస్తులు భగ్గునమండి బూడిదయితే ఆ ఇంటి యజమాని మానసిక పరిస్థితి ఎలా వుంటుంది?

ఈ విచిత్ర శక్తి హఠాత్తుగా తటస్థ పడితే దానిని ఎదుర్కోవడానికి వుపయోగపడే మార్గ దర్శక పుస్తకంలాంటి దాన్ని నిపుణులు రూపొందించాల్సిందే!

## తెల్లవారు ఝాము 04–32 గం.

వర్షం కురుస్తూనే వుంది! తెరిపి యివ్వకుండా కురుస్తూనే వుంది ఐనా మంచిర్యాల స్టేషన్ నుండి 21 అప్ నిజాముద్దీన్ దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ కదిలింది

## గురువారం, 9 జూలై 1987:

## తెల్లవారు ఝాము 04–38 గం.

రైలు హెడ్ లైట్స్‌లో పట్టాలు కనపడటం లేదు!

డ్రైవర్ బ్రేక్ వేసి రైలు ఆపాడు కుదుపుతో రైలు ఆగిపోయింది ఫ్లాష్ హెడ్‌లైటు కూడా వేశాడు

రైలు మార్గం పై నీళ్ళు కనపడుతున్నాయి ఇప్పటికే బండి దాదాపు మూడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నది ముందుకు వెళ్ళాలా, వద్దా అని సందేహిస్తున్నాడు

రైలు మార్గానికి దగ్గర్లోనే అమరాదిగ్రామం వుంది దాని ప్రక్కనే వున్న హమిరాజ్ చెరువు ని[illegible] చెరువు కట్టకి రెండు గండ్లు పడ్డాయి నీళ్ళు ఉ[illegible] వేగంతో ముందుకి వురికి ప్రవహిస్తున్నాయ్!

వరదనీరు రైలు పట్టాల మీద నిలబడి వున్న రైలుని తాకగానే ఆ వేగానికి నాలుగు పెట్టెలు పక్కకు దొర్లి నీటిలో పడి మునిగి పోయాయి వరద కెరటం బోగీలను అయిదు వందల అడుగుల దాకా ఈడ్చుకుని పోయింది అక్కడ అవి మట్టిలో కూరుకు పోయాయి


రెండవ బోగీ మాత్రం ముప్పయి అడుగుల దూరం కొట్టుకుపోయి ఒక చెట్టు అడ్డు పడటంతో ఆగిపోయింది

నీట మునిగిన పెట్టెల పై మూడు అడుగుల ఎత్తున వరద నీరు దాదాపు అర్ధగంట సేపు ప్రవహిస్తూనే వున్నది

తను కూర్చున్న దగ్గరవున్న కిటికీకి చువ్వలేవీ లేకపోవడంతో సత్యనారాయణ మూర్తి కిటికీలో నుండి బయట పడ్డాడు కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ నీటి పైకి తేలడానికి ప్రయత్నం

చేశాడు వరదనీరు అతడ్ని వెనక్కి నెడుతున్నది అతడు ఈదడం మొదలు పెట్టాడు చుట్టూ హాహాకారాలు వినపడుతున్నాయి

## రచయిత పరిచయం



ద్వితీయ బహుమతి రు. *1,000/-లు* పొందిన కథ "ఆరోప్రాణం" రచయిత శ్రీ పైడిముక్కల ఆనంద్‌కుమార్ నటుడు, రచయిత. స్వస్థలం వరంగల్ జిల్లాలోని డోర్నకల్ జంక్షన్ ప్రస్తుతం ధర్మసాగర్‌లో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ కాజీపేటలో నివసిస్తున్నారు. వీరి రచనలు పది పదిహేను వరకు వివిధ ప్రముఖ వార పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఏడేళ్లక్రిందట ఆంధ్రసచిత్ర వారపత్రికలో వీరికథ ఒకటి ప్రచురింప బడింది

రంగస్థల అభిమాని. నటనకు, దర్శకత్వానికి రాష్ట్రస్థాయి నాటకాలు, నాటికల పోటీల్లో బహుమతులు వచ్చినా తనేమీ సాధించలేదనే తపన తనలో వుందంటున్నారు శ్రీ పైడిముక్కల ఆనంద్‌కుమార్.

## శుక్రవారం, 10 జూలై 1987:
## సాయంకాలం 7–00 గం.

శర్మ నిప్పుతొక్కిన కోతిలా వున్నాడు

'వెధవ! సాయంకాలం 7 గం అయినా యింకా తగలడ లేదు' అని ఎనభై మూడో సారి వేణుగోపాల్‌ని దీవించాడు

అతడు రిహార్సల్సు కోసం రెండు రోజుల్నుండీ వరంగల్లోనే వున్నాడు ఇంటికి వెళ్ళక నలభై ఎనిమిధి గంటలు దాటింది

తన చెల్లెలికి కొడుకు పుట్టాడని, బారసాలకు వెళ్తున్నానని చెప్పాడు వేణుగోపాల్ కాని వాళ్ల చెల్లెలిది ఏ వూరో తను అడగటం మర్చిపోయాడు ఇప్పుడతడు రాకపోతే నాటకం ఆగిపోయే పరిస్థితిలో వుంది

వేణుగోపాల్ రంగశాయిపేటకు మకాం మార్చాడు ఈ మధ్యనే మార్చడం వల్ల ఎవ్వరికీ యిల్లు తెలీదు ఎలాగ? జుత్తు పీక్కున్నాడు శర్మ– వేణుగోపాల్ జాడ ఎవరు చెప్పగలరు?

'గురో! అందరి మేకప్ అయిపోతున్నది మురారి మేకప్ తప్ప' అని అరిచాడు మేకప్‌మన్

రక్తపుపోటు బాగా పెరిగేలా వుంది గ్రీన్ రూంలో నుండి బయటకు వచ్చాడు శర్మ చారిటీ షో కాబట్టి ముందుగానే టిక్కట్ల అమ్మకం జోరుగా సాగింది ప్రేక్షకులు కూడా బాగా వచ్చారు ఇప్పుడెలా? – వాళ్ళు బ్రతకనిస్తారా?

'క్షమించండి!' ఎవరిదో కంఠస్వరం విని ప్రక్కకు చూశాడు శర్మ

'నా పేరు సత్యనారాయణమూర్తి నన్ను మా వేణుగోపాల్ పంపించగా వచ్చాను' అన్నాడు అతడు ప్రాణం లేచి వచ్చింది శర్మకు 'వేణు

# ఆరో ప్రాణం

ఏమయ్యాడు? వస్తున్నాడా? అమ్మయ్య!' అన్నాడు ఆత్రంగా–

సత్యనారాయణమూర్తి మందంగా నవ్వాడు

తల అడ్డంగా తిప్పి అన్నాడు 'మరేమీ గాభరా పడకండి మీ నాటకం ఆగిపోదు వేణు చెపితే వచ్చాను నేను మురారి పాత్ర యిప్పటికే లెక్కలేనన్ని సార్లు వేశాను ఆ పాత్ర నన్ను ధరించమని వేణు నన్ను కోరాడు వేణు ఆసుపత్రిలో వున్నాడు చిన్న ప్రమాదం జరిగింది కాని ప్రాణాలకేం ముప్పు లేదులెండి''–

'ఏం జరిగింది? అంటూ కొంత ఆందోళన వ్యక్తం చేశాడు దర్శకుడు

''రైలు ప్రమాదం'' క్లుప్తంగా అన్నాడు అతను

''మైగాడ్! దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో మా వేణు యిరుక్కున్నాడా? ఎంత పని జరిగింది అన్నాడు శర్మ– అతనికి చెమటలు పోశాయి

'ఏం ఫర్వాలేదు అతడి పాత్ర నేను ధరించగలను' అన్నాడు ఓపిగ్గా సత్యనారాయణమూర్తి

ఎనిమిది గంటలకు నాటకం ప్రారంభించాలి శర్మ సమయాన్ని కచ్చితంగా పాటిస్తాడు ఆడిటోరియంలో ప్రేక్షకులు చేస్తున్న ధ్వనులు అతడ్ని ఎక్కువ సేపు ఆలోచించనివ్వలేదు శర్మని

'మీరు–' అన్నాడు ప్రశ్నార్థకంగా శర్మ

'సందేహించకండి!' అన్నాడు చిరునవ్వు నవ్వుతూ సత్యనారాయణమూర్తి

'మేకప్ మీద కూర్చుందురుగాని రండి!' అని ఆహ్వానిస్తూ గ్రీన్ రూంలోకి నడిచాడు శర్మ–

''పాపం! ప్రమాదంలో యిరుక్కున్నాడా? వేణూ'' అంటూ

అతడి వెనుక బయలుదేరుతూ అన్నాడు సత్యనారాయణమూర్తి! మీరు అనుమతిస్తే నా మేకప్ నేనే చేసుకుంటాను. ప్లీజ్ డోంట్ వర్రీ!''

## శుక్రవారం, 10 జూలై 1987:
## రాత్రి 11-00 గం.

'నాటకం ఇంత బాగా వస్తుందని నేను అనుకోలేదు ముఖ్యంగా మీ నటన సూపర్బ్–' అన్నాడు శర్మ సత్యనారాయణమూర్తితో కృతజ్ఞతా పూర్వకంగా చిరునవ్వు నవ్వాడు అతడు అదో రకం చిరునవ్వు అది

'మీరు నాకు సెలవు ఇప్పించాలి నాకు యిప్పుడు అర్జంటు పనులున్నాయి వెళ్లక తప్పదు'

'అదేమిటండీ– మీ పరిచయ భాగ్యం కలిగి ఎంతో సేపు కాలేదు పైగా మీలాంటి ప్రతిభానంతులతో కాసేపు ముచ్చటించాలని కోరికగా వుంది ఆనవాయితీగా నాటకం అయిపోగానే చిన్న పార్టీ ఏర్పాటు చేశాను మీరు కూడా పాల్గొనక తప్పదు' అన్నాడు శర్మ

'క్షమించాలి'– అతని మాట ఒక నిర్ణయం లాగ వుంది

'లేదు, లేదు మీరలా అనకూడదు పైగా వేణు ఆరోగ్య పరిస్థితి గురించి మా ఆందోళన మీకు తెలవంది కాదు '

'మీ ఆందోళనను నేను అర్థం చేసుకోగలను ఈ ప్రమాదంలో నేను చిక్కుకున్నానని మా వాళ్ళు కూడా అపోహపడి ఎంత గొడవ జరుగుతున్నదో, ఏమో! నన్ను దయ చేసి వెళ్ళనివ్వండి వేణు గురించి మీకు త్వరలోనే వివరాలు తెలుస్తాయి మీ ఆదరాభిమానాలను మన్నించి ఉండలేకపోతున్నందుకు మీరు మరోలా అర్థం చేసుకోవద్దు నేను వెళ్తాను' అన్నాడు సత్యనారాయణమూర్తి

మరో మాట మాట్లాడలేకపోయాడు శర్మ

కదిలి వెళ్ళిపోతున్న సత్యనారాయణమూర్తి వేపు చూస్తూ నిలబడిపోయాడు


## శనివారం, 11 జూలై 1987;
## ఉదయం 08–30 గం.

ముందు గదిలోకి వచ్చి బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్నాడు శర్మ అతడు అప్పుడే నిద్ర లేచాడు

టీపాయ్ మీద పడవేసి వున్నాయి దినపత్రికలు నాటకం మూలంగా అతడికి మూడు రోజుల్నుండీ పేపరు చూడటం కుదరనేలేదు!

ఆవులించి సోఫాలో చేరగిలబడి ఒక దినపత్రికని అందుకున్నాడు అది పదవ తారీఖుది–

పతాక శీర్షికలో దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌కి సంభవించిన ప్రమాద వివరాలను ప్రముఖంగా ఫోటోలతో సహా ప్రచురించారు






## 'నాకత్తి నాకు ముఖ్యంఅది లేందే పార్లమెంటులోకి రాను'

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

## 27-1-'90 లోగా అందేలాగ రిపార్టీలు పంపించాలి

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి.

– ఎడిటర్

**"తల్లక్రిందులా అవ్వాలంటావ్ ఓ.కే. !"**

### * రు. 25 బహుమతి పొందిన రిపార్టీ :

**" బాబ్బాబూ ! లాగు తొడుక్కునిరా !"**

-దూరదేశం హయగ్రీవం (చిన్నవాల్తేరు)

### * రు. 15 బహుమతి పొందిన రిపార్టీ :

**"అంతేకాదు...తపస్సు కూడా చెయ్యాలిగురూ !**

-కొడాలి శ్రీవాణి (గుళ్లపల్లి)

### మరి కొన్ని వాగ్బాణాలు

"ఓడిపోయాక చేసేదదేగా !"

-పి. జానకిరామ్ (గుంటూరు)

అలాగేమరి..పడకుండా త్రిశంకుస్వర్గం చూపిస్తావా?!"

-యం.పి.ఎస్. కళ్యాణి (విశాఖపట్నం)

### లక్కీ పేర్లు

ఆర్. విశ్వేశ్వరరావు (ఏలూరు), నివాస్ (కొత్తగూడెం), కె. రవికుమార్ (తెనాలి), ఎ.వి.ఆర్. ప్రసాద్ (నెల్లూరు), కె.వి. మధుసూదన్ (కాకినాడ), కె. ఎన్నార్ నమ్మి (పెనుగొండ), వి. శేషగిరిరావు (కూరాడ), ఎం.ఎస్. నాయుడు (మచిలీపట్నం), కె.వి. లక్ష్మణరావు (మానేపల్లి), ఓగిరాల శ్రీ శాస్త్రి (చాగల్లు).

## ఆరోప్రాణం

వివరాలు చదువుతూ మృతుల పేర్ల దగ్గరకు వచ్చాడు భయంగా భయంగా ఒక్కసారి సోఫాలో నిటారుగా కూర్చున్నాడు మృతుల పేర్లలో శ్రీ ఓరి వేణుగోపాల్ (28) అన్న అక్షరాలు కనపడ్డాయి

వేణు ఆసుపత్రిలో మరణించాడా? లేక రైల్లోనే సత్యనారాయణమూర్తిని తన బదులు నాటకం వేయమని అడిగాడా? ముందు రాబోయే పరిస్థితి అతడు వూహించాడా? ప్రమాదం జరిగిన తర్వాత కూడా అతడికి నాటకం సంగతి గుర్తు ఉండటం అసంబద్ధంగా తోచింది శర్మకు

కణతలు నొక్కుకున్నాడు భారంగా శర్మ తల పగిలిపోతున్నట్టుంది గుండె వేగం కూడా పెరిగింది! వేణుగోపాల్ చనిపోయాడా?

వేణు యిల్లు రంగశాయిపేటలో వుంది అక్కడికి వెళ్తే వివరాలు తెలుస్తాయా? అతడి యిల్లు తను సమాజ సభ్యుల్లో ఎవరికైనా తెలుసా? కనుక్కోవాలి అంతలో

'శర్మగారూ!' అన్న కేక వినపడ్డది

ఎవరో పిలుస్తున్నారు బయట!

లేచి బయటకు వెళ్లే ఓపిక లేకపోయింది శర్మకు ఈలోగా

'శర్మగారూ?' అంటూ లోపలకు వచ్చాడు ఆ వ్యక్తి.

'దె ద్దె. దెయ్యం!' అని తడబడ్డాడు శర్మ. నిలువు గుడ్లేసుకుని చూస్తూ

"కాదండీ బాబూ! నేను వేణుగోపాల్‌నే దెయ్యాన్ని కాను మీరు అలా చూడకండి నాకు భయం వేస్తుంది" అంటున్నాడతను అతడ్ని చేతిలోని పేపరునీ మార్చి మార్చి చూశాడు శర్మ!

"ఆ పేపరు ఈ రోజే నేనూ చూశానండీ! మా ఇంట్లో ఒకటే ఏడుపులూ, మొత్తుకోవడాలూను నిజానికి నేను పెట్టిలో నుండి బయటపడ్డాను ప్రక్కనే వున్న కిటికీలో నుండి సత్యనారాయణమూర్తి అనే నా మిత్రుడు కూడా బయటపడటం చూశాను కాని వరదనీరు ఉధృతికి అతనెటో కొట్టుకు పోయాడు అంతలో నేను మరో వేపుకు విసిరివేయబడ్డాను! ఏం జరిగిందో తెలియదు నాకు స్పృహ వచ్చేసరికి ఆసుపత్రిలో వున్నాను"- శర్మకిప్పుడు నమ్మకం కలిగింది - తేరుకున్నాడు

"రైల్లో నాకు సత్యనారాయణమూర్తిగారు కలిశారు ఆయన అడిగితే నా చిరునామా యిచ్చాను అయ్యో! పాపం! దీన్నిబట్టి ఆయన శవం జేబులో వున్న పర్సులో నా పేరున్న కాగితం చూశారు రైల్వేవారు అనుకోవాలి" అన్నాడు వేణుగోపాల్

శర్మ కిప్పుడు మతి పోయింది! మరి? నాటకంలో వేషం వేసి వెళ్ళిపోయిన సత్యన్నారాయణమూర్తి? అతను అవాక్కై పోయాడు

○